# 52. (126)

"దేవా! నీ తలంపులు నాకెంత ప్రియమైనవి" కీర్తన 139:17

పల్లవి: దేవా! నీ తలంపులు అమూల్యమైనవి నా యెడ నా యెడల
నీ కరుణ సర్వసదా నిలుచుచున్నది

1. స్తుతులర్పింతు ప్రభు నీకు నేడే – స్తుతి పాడెద హృదయముతో
స్తుతించి వర్ణించి ఘనపరతున్ – నీవే నా రక్షకుడవని ॥దేవా॥

2. మొదట నిన్ను యెరుగనైతిని – మొదటే నన్ను యెరిగితివి
వెదుకలేదు ప్రభువా నేను – వెదికితివి యీ పాపిని ॥దేవా॥

3. మరణమగు వూబిలో నుంటిని – కరుణ నిలిచెనన్ను రక్షింప
మరణము నుండి రక్షింప నన్ – నా ప్రభు బలియాయెను ॥దేవా॥

4. పాపలోకములో మునిగియుంటి – పాప శిక్షకు పాత్రుడను
యేసుప్రభు సిలువ సహించెను – నాకు నూతన జీవమొసగ ॥దేవా॥

5. అద్భుతమైనది సిలువ దృశ్యం – ప్రభువును కొట్టి ఉమ్మివేసిరి
ప్రభును వర్ణింప నశక్యము – ప్రభువే సహించె దుఃఖము ॥దేవా॥

6. యెట్లు మౌనముగానుందు ప్రభు – చెల్లింపక స్తోత్ర గీతము
కాలమంతా పాడుచుండెద – నీ ప్రేమ అపారమైనది ॥దేవా॥